గౌరవనీయులైన న్యాయమూర్తిశ్రీ. ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర నారాయణ

<u>సివిల్ మిస్లేనియస్ అప్పీలు నంబరు.365/2015</u>

<u>తీర్పు:</u>

( గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఆర్. సుభాష్ రెడ్డి గారిచే వెలువరించబడెను)

పెండింగ్ లో ఉన్న ఏ.ఓ.పి.నంబరు.140/2015లో దాఖలైన ఐ.ఏ.నంబరు.437/2015లో తేదీ.16-04-2015న ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లాలోని వివేకవంతుడైన రెండో అందనపు జిల్లా జడ్జి జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్ 1996, లోని సెక్షన్ 37 ప్రకారం పిటిషనర్ ఈ అప్పీలు దాఖలు చేశాడు. అప్పీలుదారు తెలిపిన వివరాల ప్రకారం. పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని లీజుకివ్వాడానికి 1,2 మరియు 3వ ప్రతివాదులు తనతో లైసెన్స్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా, వాళ్లు 4వ ప్రతివాదితో మరో అగ్రిమెంట్ కుదుర్చుకొని అతనికి పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని అప్పగించారు. అందులో 4వ ప్రతివాది పాదరక్షల (చెప్పులు, బూట్లు) వ్యాపారం ఆరభించాడు.దాంతో తను ఏ.ఓ.పి.ని. దాఖలు చేస్తూ పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని 1,2 మరియు 3వ ప్రతివాదులు 4వ ప్రతివాదికి గాని మారేతర కిరాయి దారునికి గాని ఇవ్వకుండా నిరోధించాలని, ఒకవేళ ఇప్పటికే సదరు ఆస్తిని 4వ ప్రతివాది స్వాధీన పర్చుకుని ఉంటే ఏ.ఓ.పి. పెండింగ్ లో ఉండగా అతను గాని మారేతర వ్యక్తులు గాని అందులోని ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థిస్తూ ప్రస్తుత ఐ.ఏ. కూడా దాఖలు చేశాడు. పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని అయినంత వరకు 4వ ప్రతివాదికి ముందే అప్పగించడం మూలాన మరియు 4వ ప్రతివాది అందులో పాదరక్షల వ్యాపారాన్ని ఆరంభించినందున, దిగువ కోర్టు 16-04-205 ఐ.ఏ.ను కొట్టివేస్తూ ప్రస్తుత సవాలు చేయబడిన ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రస్తుత అప్పీలులో అపిలెంట్ తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ ఎలాంటి వివాదాలనైనా మధ్యవర్తిత్వం (ఆర్బిట్రేషన్) ద్వారా పరిష్కరించుకోవాలని లైసెన్స్ అగ్రిమెంట్ లో

ఉన్నప్పటికి, అపిలెంట్ సివిల్ దావా దాఖలు చేయడం ద్వారా తన హక్కులకు భంగం కలిగించుకున్న వాడయ్యాడని సివిల్ కోర్టు సవాలు చేయబడిన ఉత్తర్వులలో అభిప్రాయ పడింది.

న్యాయవాది వాదనలు కొనసాగిస్తూ ఐ.ఏ.లో నమోదైన నిర్ణయాల ఆధారంగా చేసుకుని ఏ.ఓ.పి.లో ఎలాంటి వాదనలు లేనట్లుగా పరిగణనలోకి తీసుకుని సదరు ఏ.ఓ.పి.ని ఉత్తర్వుల జారీ కోసం లిస్ట్ చేశారు.

అయితే ఉత్తర్వులు ఐ.ఏ.లో మాత్రమే జారీ చేశారు. ఈ నేపథ్యంలో, ఏ.ఓ.పి.లో క్లెయిమ్ చేసిన పరిహారం కోసం విద్యావంతులైన న్యాయవాదుల తుది వాదనలను వినకుండా ఐ.ఏ.లో నమోదైన విషయాలను ఆధారం చేసుకుని ఏ.ఓ.పి.ని పరిష్కరించడానికి లేదుఏది ఎలా ఉన్న, అప్పీలుదారు వాదనలననుసరించి కూడా, ఇప్పటికీ పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని 4వ ప్రతివాదికి అప్పగించినందున వలన మరియు అతను అందులో పాదరక్షల వ్యాపారం చేస్తున్నందు వలన మధ్యంతర ఇంజక్షను ఉత్తర్వులు జారీ చేయడానికి నిరాకరిస్తూ, దిగువ కోర్టు వెలువరించిన తీర్పుతో మేము ఏకీభవిస్తున్నాము. ఆ కారణముగా,మేము దిగువ కోర్టు జారీ చేసిన ఇంజక్షన్ ఉత్తర్వుల విషయంలో జోక్యం చేసుకోలేము, కానీ అదే సమయంలో, ఇరు వైపుల వాదనలను విని, 16-04-2015నాటి ఉత్తర్వులలోని పరిశీలనలు వాఖ్యల ప్రభావానికి లోను కాకుండా, ఏ.ఓ.పి.ని యోగ్యతలననుసరించి వేగవంతంగా పరిష్కరించాలని వివేకవంతుడైన రెండో అదనపు జిల్లా జడ్జిని ఆదేశించడం సముచితమని మేము భావిస్తున్నాము.

పైన ఉదహరించిన కారణాల దృష్ట్యా అప్పీలు పరిష్కరిస్తూ తీర్పు చేయడమైనది.ఈ అప్పీలుకు సంబంధించినఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే, అవి కూడా ముగించబడెనుఖర్చులు లేవు.

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

8 జూన్,2015

ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి